This Question Paper consists of 32 questions 8 printed pages.
8 పుటలున్న ఈ ప్రశ్నపత్రములో 32 ప్రశ్నలున్నవి.

Roll No.
రోల్ నెం.

Code No. 63/S/A/T
కోడ్ నెం.

Set / సెట్ A

# TELEGU
## తెలుగు
## (205)

Day and Date of Examination ..........................................................................
(పరీక్ష యొక్క తేదీ మరియు సమయము)

Signature of Invigilators 1. ..........................................................................
(ఇన్విజిలేటర్ల యొక్క సంతకము)

2. ..........................................................................

**సూచనలు:**

1. అభ్యర్థి తన రోల్ నంబరు ప్రశ్నాపత్రం తొలి పుటపై వేయాలి.

2. ప్రశ్నాపత్రంలోని మొత్తం పుటల సంఖ్య, ప్రశ్న పత్రం తొలి పుట పై భాగం లోని పుటల సంఖ్యతో సరిపోయిందో లేదో సరి చూచుకోవాలి. ప్రశ్నలు వరుస క్రమంలో ఉన్నది లేనిది కూడా సరిచూచుకోవాలి.

3. సంక్షిప్త (ఆబ్జెక్టివ్) ప్రశ్నలలో ప్రతి ప్రశ్నకు (A), (B), (C) మరియు(D) అనే నాలుగు జవాలున్నాయి. సరైన సమాధానం గుర్తించి, మీ కిచ్చిన సమాధాన పత్రంలో రాయాలి.

4. సంక్షిప్త (ఆబ్జెక్టివ్) ప్రశ్నలకు వేరుగా సమయం కేటాయించలేదు. అన్ని ప్రశ్నలకు నిర్ణీత గడువు లోపల జవాబులు రాయాలి.

5. సమాధానాల పుస్తకంలో ఎటువంటి గుర్తులు, సంజ్ఞలు, రోలు నంబరు వేయరాదు. దీన్ని అతిక్రమించిన వాళ్ళ అనర్హులుగా గుర్తింపబడతారు.

6. ప్రశ్నపత్రం యొక్క కోడ్ నెం. 63/S/A/T సెట్ A సమాధాన పత్రం మీద రాయాలి.


Unnati Educations
9899436384, 9654279279

# TELEGU

## తెలుగు

## (205)

సమయం : 3 గంటలు ] [ గరిష్ఠ మార్కులు : 100

**గమనిక :** (i) అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి.

(ii) అన్ని ప్రశ్నలకు మార్కులు సూచింపబడ్డాయి.

(iii) నిర్దేశిత సమయంలోనే జవాబులు రాయాలి.

బహుళైచ్ఛిక ప్రశ్నలు, వీటి సమాధానాలు మీ సమాధాన పుస్తకంలో రాయండి.

**1.** ''ఏ దేశమేగినా, ఎందు కాలిడినా
పొగడరా నీ తల్లి భూమి భారతిని'' – ఇది రాసినవారు 1

(A) గురజాడ అప్పారావు (B) రాయప్రోలు సుబ్బారావు

(C) దేవులపల్లి కృష్ణశాస్త్రి (D) పానుగంటి లక్ష్మీనరసింహారావు

**2.** నిద్రాణాంధ్ర ధరాస్థలిని మేలుకొల్పగలిగిన వారు 1

(A) పొట్టి శ్రీరాములు (B) ప్రకాశం పంతులు

(C) వీరేశలింగం (D) గురజాడ అప్పారావు

**3.** కృష్ణా తీరంలో ఉన్న క్షేత్రం 1

(A) అమరావతి (B) మహానంది

(C) కాశీ (D) వేములవాడ

**4.** కాకతీయుల శిల్పకళకు తార్కాణం 1

(A) అమరావతి (B) హంపి

(C) వేయిస్తంభాల గుడి (D) లేపాక్షి

**5.** ''ననుపాలింప నడచి వచ్చితివో'' అని అన్నది 1

(A) త్యాగయ్య (B) అన్నమయ్య

(C) క్షేత్రయ్య (D) రామదాసు



Unnati Educations
9899436384, 9654279279

**6.** దేశ స్వాతంత్ర్యానికి గాంధీజీ వాడిన ఆయుధం ఏది? 1

(A) కత్తి (B) తుపాకీ

(C) సత్యాగ్రహం (D) నిరాహార దీక్ష

**7.** తాళ్ళపాక తిమ్మక్కను మొదటి తెలుగు కవయిత్రిగా పరిచయం చేసిన వారు 1

(A) తిరుపతి శాస్త్రి (B) రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ

(C) వేటూరి ప్రభాకరశాస్త్రి (D) మానవల్లి రామకృష్ణ కవి

**8.** స్ఫురద్రూపి అనే పదానికి అర్థం 1

(A) అందమైనవాడు (B) కురూపి

(C) తెలివి కలవాడు (D) బుద్ధిలేనివాడు

**9.** సాక్షరతా భవనం నిర్మించిన స్థలం 1

(A) మహబూబ్ నగర్ (B) మద్రాసు

(C) హైదరాబాదు (D) కర్నూలు

**10.** శివతాండవం రాసిన కవి 1

(A) గురజాడ (B) కందుకూరి

(C) చిలకమర్తి (D) పుట్టపర్తి

**11.** మాతృభాషాభిమానం ఎలా కలుగుతుంది? 5

**లేదా**

గిరిజనాభివృద్ధికై జరిగే కృషిని గురించి రాయండి.

**12.** తుల్యభాగ జనన వృత్తాంతం 5

**లేదా**

కొంగ, ఎండ్రి, చేపల మాటలను సంభాషణ రూపంలో రాయండి.



Unnati Educations
9899436384, 9654279279

**13.** పర్యావరణ విపత్తుకు కారణాలు ఏమిటి? 4

**లేదా**

"ఎన్నికల బాగోతం"ను మీ మాటల్లో వివరించండి.

**14.** మీ పాఠ్యభాగమాధారంగా నన్నయ కవితా లక్షణాలను పేర్కొనండి. 4

**లేదా**

సమాచార–సాంకేతిక రంగాల ప్రయోజనాన్ని తెలపండి.

**15.** ఒలింపిక్ క్రీడల గురించి రాయండి. 4

**లేదా**

విజయనగర సామ్రాజ్యంలో సామాన్యుల జీవన విధానాలు.

**16.** ఈ కింది వాటిల్లో **ఆరింటికి** జవాబులు రాయండి : 6×3=18

(అ) గురుకుల విద్యాభ్యాసం

(ఆ) ఎంగ్రడి కొంగ సంభాషణ

(ఇ) మానవ నిర్మిత పర్యావరణం

(ఈ) యమధర్మరాజుకు ఏర్పడిన గడ్డుప్రశ్న

(ఉ) కంప్యూటర్ ప్రోగ్రామ్

(ఊ) వేమన చెప్పిందేమిటి?

(ఎ) కృషిని నమ్ముకుంటే ఏం జరుగుతుంది?

(ఏ) శాస్త్రదృష్టి అంటే ఏమిటి?

(ఐ) మీ పాఠ్యాంశం ఆధారంగా హైస్కూలును వర్ణించండి.

(ఒ) దాశరథి రచనలోని ఆంధ్రాభిమానం

**17.** కింది పద్యాల్లో **ఒకదానికి** ప్రతిపదార్థ తాత్పర్యం రాయండి : 5

తనయుడు గాడు శాత్రవుడు దానవ భర్తకు వీడు దైత్య చం
దన వనమందు గంటకయుత క్షితిజాతము భంగి బుట్టినా
డనవరతంబు రాక్షసకులాంతకు బ్రస్తుతి సేయుచుండ దం
డనమున గాని శిక్షలకు డాయడు పట్టుడు కొట్టుడుద్ధతిన్



Unnati Educations
9899436384, 9654279279

**లేదా**

కొంకక సావధానమతి గూర్చి వినుండిదె, మత్కుమారికై
యుంకువ సేసినాడ వివిదోజ్జ్వలమైన ధనంబు, గాన నీ
శంకరు చాపమెక్కిడిన సత్త్వఘనుండగు వానికిత్తు నీ
పంకజ నేత్ర సీత, నరపాలకులార ! నిజంబు సెప్పితిన్

**18.** పార్వతీశం బారిష్టరుగా చేసిన పనులను వివరించండి. 5

**లేదా**

పార్వతీశం రైలు ప్రయాణాన్ని మీ మాటలలో వర్ణించండి.

**19.** మద్రాసు రైల్లో పార్వతీశం అనుభవాలు 4

**లేదా**

థామస్ కుక్ కంపెనీవారు పార్వతీశానికి కలిగించిన సౌకర్యాలు ఏమిటి?

**20.** కింది ప్రశ్నల్లో **రెండింటికి** జవాబులు రాయండి : 6

(క) పార్వతీశం తండ్రికి రాసిన తొలి ఉత్తరం వివరాలు

(ఖ) చెన్నపట్నం రైలు స్టేషనులో పార్వతీశాన్ని బండివాళ్ళు ఆహ్వానించిన పద్ధతి

(గ) పార్వతీశం ఇంగ్లండు ప్రయాణం

**21.** కింది వాటిల్లో **ఒకదానికి** 10 వాక్యాల జవాబులు రాయండి : 3

(క) ఈ మధ్యకాలంలో జరిగిన ఒక సంఘటనను తెల్పుతూ మీ మిత్రునికి లేఖ రాయండి.

(ఖ) విద్యార్థులు సమకాలీన సమస్యలకు స్పందించవలసిన తీరును వివరిస్తూ ఒక వ్యాసం రాయండి.

(గ) కంప్యూటర్ యుగం – మానవ సంబంధాలు



Unnati Educations
9899436384, 9654279279

**22.** ఈ కింది పద్యానికి భావం రాయండి : 3

(క) అల్పుడెప్పుడు పల్కు నాడంబరముగాను
సజ్జనుండు పల్కు చల్లగాను
కంచు మ్రోగినట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామ వినుర వేమ

**లేదా**

(ఖ) కింది వచనం చదివి, దాని కింది ప్రశ్నలకు జవాబులు రాయండి :

దుర్గాబాయి వివాహం 1953వ సంవత్సరంలో జరిగింది. 1959 నుండి 1961 వరకు జాతీయ విద్యామండలి అధ్యక్షురాలిగా పని చేసింది. 1963లో ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేటు పట్టానిచ్చి గౌరవించింది.

ప్రశ్నలు:

(అ) దుర్గాబాయి వివాహం ఎప్పుడు జరిగింది?

(ఆ) 1959 నుండి దేనికి అధ్యక్షురాలిగా పని చేసింది?

(ఇ) ఏ విశ్వవిద్యాలయం దుర్గాబాయికి గౌరవ డాక్టరేటు పట్టాను ఇచ్చింది?

**23.** (క) కింది వాటిల్లో **రెండింటికి** అర్థాలు రాసి, వాటిని స్వంత వాక్యాల్లో ప్రయోగించండి : 4

(i) కాకతాళీయం

(ii) తేలికగా మాట్లాడు

(iii) గర్వకారణం

(iv) తలప్రాణం తోకకు రావడం

**లేదా**

(ఖ) కింది వాటిల్లో **రెండింటిని** సోదాహరణంగా వివరించండి :

(i) పూర్వపదం

(ii) సంయుక్త వాక్యం

(iii) ద్వంద్వ సమాసం

(iv) నామవాచకం



Unnati Educations
9899436384, 9654279279

**24.** అర్థాంతర న్యాసాలంకారాన్ని వివరించండి. 2

**లేదా**

ఉత్ప్రేక్ష అలంకారాన్ని గురించి తెలపండి.

**25.** ఉత్పలమాల పద్య లక్షణాలను తెలపండి. 3

**లేదా**

"తరుణీ సుందర దంత ఘట్టనలసత్ తాంబూల రాగ ప్రభా" –
ఈ పాదాన్ని గణవిభజన చేసి, ఇది ఏ పద్యపాదమో గుర్తించండి.

**26.** ఈ కింది వాటిల్లో **రెండు** సమాసాలు వివరించండి : 2

(క) శివలాస్యము

(ఖ) ఇతిహాస పురాణాలు

(గ) జ్ఞాన హీనుడు

(ఘ) వ్యర్థ పదార్థములు

**27.** ఈ కింది పదాల్లో **రెండింటికి** సంధి విశేషాలు తెలపండి : 2

(క) కేశవాచార్యులు

(ఖ) సమర్థుండగుటన్

(గ) శాఖోపశాఖలు

(ఘ) మొట్టమొదట

**లేదా**

గురజాడ అప్పారావు కన్యాశుల్కం అనే నాటకాన్ని రచించాడు. అది పాఠకాదరణను విపరీతంగా పొందింది.
ఈ వాక్యాలలోని భాషా భాగాలను గుర్తించండి.

**28.** కింది వాటిల్లో **ఒకదానికి** వ్యుత్పత్తి, అర్థం రాయండి : 1

(క) అమరులు

(ఖ) నృపాలుడు

(గ) నందనుడు

(ఘ) వార్ధి



Unnati Educations
9899436384, 9654279279

**29.** కింది పదాలకు ప్రకృతి, వికృతులు రాయండి : 2

(క) గుణము

(ఖ) వంశము

(గ) అగ్ని

(ఘ) పక్కి

**30.** (క) కింది వాటిల్లో **రెండింటికి** నానార్థాలు రాయండి : 2

(i) సత్త్వము

(ii) రాజు

(iii) పంకజము

(iv) గుణము

లేదా

(ఖ) కింది వాటిలో **రెండింటికి** పర్యాయ పదాలు రాయండి :

(i) ఇల

(ii) పూవు

(iii) సూర్యుడు

(iv) శంకరుడు

**31.** మీ పాఠ్యాంశాల ఆధారంగా కింది ఖాళీలను పూరించండి : 3

(క) తల్లిదండ్రుల మీద ___________ పుత్రుండు.

(ఖ) భారతదేశం భిన్న ___________, ___________ కాణాచి.

(గ) జానపద సాహిత్యం ___________.

**32.** కింది పదాలను నిఘంటు క్రమంలో అమర్చి అర్థాలు రాయండి : 3

(క) స్పర్థ

(ఖ) కల

(గ) అమరులు

(ఘ) తల

(జ) ధర్మము

(చ) మిత్రుడు

★ ★ ★



Unnati Educations
9899436384, 9654279279